# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM


తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 2 మే 2025

సంపుటి: 15, సంచిక: 25, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ప్రతి ఒక్క ఉగ్రవాదిని మట్టుబెడతాం



మోదీ ప్రభుత్వంలో ఎవరూ తప్పించుకోలేరు: షా వార్నింగ్
ఉగ్రవాదంపై పోరులో ప్రపంచమంతా భారత్‌తో

2

## కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం



హైదరాబాద్ మే1(నిఘా న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో

# కాంగ్రెస్ కుల గణన... బుట్ట దాఖలేనా!

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు



కాంగ్రెస్ లా ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం

బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇచ్చిన కాంగ్రెస్ సర్వే

బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి

మండల్ కమిషన్ నివేదికను అటకెక్కించిన కాంగ్రెస్

కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ మే1(నిఘా న్యూస్): బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి ..మిగతా 2లో



## ఆర్టీసీ ఆదాయాన్ని... మీ చేతుల్లోనే పెడతా!

ఏం చేద్దామో మీరే నిర్ణయించండి

సమ్మె ఆలోచన విరమించుకోండి.. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది

ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి

మేడే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మే1 (నిఘా న్యూస్): ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి. ఏదైనా సమస్య ఉంటే మంత్రితో చర్చించండి.వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. మీ కోసమే ఖర్చు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో ..మిగతా 2లో



## నేడు అమరావతిలో... ప్రధాని మోడీ ప్రసంగం

అమరావతి పునర్నిర్మాణ సభలో

58 వేల కోట్ల పనులకు శంకుస్థాపన

భారీగా ఏర్పాట్లు చేసిన కూటమి ప్రభుత్వం

మధ్యాహ్నం 12కల్లా సభా ప్రాంగణానికి బస్సుల రాక

సభికులకు బస్సుల్లోనే మంచినీరు, ఆహారం అందచేత

మరోమారు అధికారులతో సమీక్షించిన మంత్రుల బృందం

అమరావతి మే 1(నిఘా న్యూస్): ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం గురువారం జరగనుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కేవలం గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. ఈ సందర్భంగా 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోడీ చేతుల మీద జరగనున్నాయి. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ..మిగతా 2లో

## ఉపాధిశ్రామికుల ఆత్మీయ సమావేశ ఉపాధి

కూలీలతో పవన్ కళ్యాణ్ భేటీ



అమరావతి మే1(నిఘా న్యూస్): ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల ..మిగతా 2లో



## ఒకే ఫ్రేమ్‌లో అలనాటి నటులు

ఎంటర్‌టైన్మెంట్ హబ్‌గా భారత్

వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని ప్రసంగం

ముంబయి మే1(నిఘా న్యూస్): భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, ..మిగతా 2లో

## ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఆత్మకూరు, మే 1(నిఘా న్యూస్): రాష్ట్రంలో తొలిదశలో పూర్తిచేసిన 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు ..మిగతా 2లో



## జనన, మరణ ధ్రువీకరణతో ఓటర్ అనుసంధానం

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

2

## ఇంకా భారత్‌లోనే... పహల్గామ్ ఉగ్రవాదులు



దాడికి పాల్పడిన ఉగ్రవాదులు దేశం విడిచి పారిపోలేదన్న ఎన్ఐఏ

జమ్మూ కశ్మీర్‌లోనే దాక్కొని ఉన్నట్లు అనుమానం

న్యూఢిల్లీ మే 1 (నిఘా న్యూస్): పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల ఆచూకీ కోసం భద్రత బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. వీరి జాడ కోసం జల్లెడ పట్టి అణువణువు శోధిస్తున్నాయి. అయితే, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఇంకా దేశం విడిచి పారిపోలేదని జాతీయ పరిశోధన సంస్థ వెల్లడించింది. వీరంతా జమ్ము కశ్మీర్‌లోనే దాక్కొని ఉన్నట్లు ఎన్ఐఏ అధికారులు ..మిగతా 2లో



## 'ధ్రువ్' హెలికాప్టర్లకు లైన్ క్లియర్

2



## రూపాయికి ఇడ్లీ రాకపోయినా... ఎకరం భూమి ఇస్తున్నరు

కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు

ఇసుక, మట్టి, మద్యం ప్రతిదీ మాఫియానే

వచ్చే ప్రభుత్వంలో కార్యకర్తలకు న్యాయం చేస్తా

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీలో వైఎస్ జగన్

2

## భూభారతిపై విస్తృత అవగాహన

పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న మంత్రి పొంగులేటి



హైదరాబాద్ మే1(నిఘా న్యూస్): భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో ..మిగతా 2లో



రైల్వే కోడూరు మండలం శెట్టి గుంట గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు భక్తులతో కలిసి జాతర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్కొన్నారు.

– రైల్వేకోడూరు, మే 1 (నిఘా న్యూస్):

## డీసీఎంఎస్ చైర్మన్‌ను అభినందించిన మంత్రి



**రైల్వే కోడూరు, మే 1 (నిఘా న్యూస్):** జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా ఎర్రగుంట్ల జయప్రకాష్ నియమితులైనందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయనను విజయవాడ క్యాంపు కార్యాలయంలో అభినందించారు. రైల్వే కోడూరుకి చెందిన ఎర్రగుంట్ల జయప్రకాష్ చాలా ఏళ్ల నుంచి టిడిపిలో చురుగ్గా పనిచేస్తున్నారు. పార్టీకి ఆయన అందించిన సేవలకుగాను ప్రభుత్వం డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమించింది.

## గంగమ్మ తల్లికి వజ్రాల హారం



**రైల్వే కోడూరు, మే 1(నిఘా న్యూస్):** రైల్వే కోడూరులో వైభవంగా గంగమ్మ జాతర నిర్వహిస్తున్న సందర్భంగా గంగమ్మ విగ్రహానికి పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు కుటుంబ సమేతంగా వజ్రాలహారాన్ని సమర్పించారు. విశ్వేశ్వర నాయుడు స్వగృహం నందు గట్టం కుండకు పూజల నిర్వహించి హారాన్ని గంగమ్మ జాతర కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ హారాన్ని గంగమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన తర్వాత అలంకరిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## మే డే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



**శ్రీకాళహస్తి, మే 1 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ మే డే అనేది సహస్రాబ్దాల నాటి సుదీర్ఘమైన మరియు వైవిధ్యమైన చరిత్ర కలిగిన మే 1 వేడుక సంవత్సరాలుగా, ప్రపంచ వ్యాప్తంగా అనేక విభిన్న కార్యక్రమాలు ఉత్సవాలు జరిగాయి, వాటిలో ఎక్కువ భాగం సీజన్ మార్పును (ఉత్తర అర్ధగోళంలో వసంతకాలం) స్వాగతించే ఉద్దేశ్యంతో ఉన్నాయి. 19వ శతాబ్దంలో, యునైటెడ్ స్టేట్స్‌లో కార్మికుల హక్కుల కోసం, ఎనిమిది గంటల పనిదినం కోసం 19వ శతాబ్దపు కార్మిక ఉద్యమం నుండి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ఉద్భవించడంతో, మే డే కొత్త అర్థాన్ని సంతరించుకుంది అని తెలిపారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ యూనియన్ ఆటో అంబులెన్స్ యూనియన్ జయ రామరావు వీధి మున్సిపల్ యూనియన్ సివిల్ సప్లై గోదాం ఊరందూరు ఆటో స్టాండ్, కరెంట్ ఎంప్లాయిస్ యూనియన్ హాస్పిటల్ ఎంప్లాయిస్ యూనియన్ పలుచోట్ల మేడే సందర్భంగా జండాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రొద్ద గోపి ఏఐటీయూసీ అధ్యక్షులు మురళి ప్రజానాట్యమండలి నియోజకవర్గం అధ్యక్షులు చారుశీల ప్రజానాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి మునిచందు అయ్యప్ప శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్రం

**● మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం ● సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**



**వైరా, మే 1(నిఘా న్యూస్):** చికాగో నగరంలో పెట్టుబడి దారుల తుపాకులకు ప్రాణాలను బలిదానం చేసిన కార్మికుల పోరాట చరిత్రను, త్యాగాలను స్మరించుకుంటూ మే డే పోరాట స్ఫూర్తితో శ్రమ దోపిడీ, అసమానతలు, సామ్రాజ్యవాదం, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కార్మికులు నిరంతరం పోరాడాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం వద్ద డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, రింగ్ రోడ్డు సెంటర్ వద్ద పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు పార్టీ జెండాలను ఎగురవేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు, సోమవారం, లాలాపురం, పల్లిపాడు, దిద్దుపుడి, బ్రాహ్మణపల్లి, హనుమాన్ బజార్, సుందరయ్య నగర్, లీలా సుందరయ్య నగర్‌లలో సీనియర్ నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు. అనంతరం డప్పు దళంతో వందల సంఖ్యలో పార్టీ శ్రేణులు సిఐటియూ, పార్టీ జెండాలను ఎత్తుకుని మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి నినదిస్తూ వైరా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భూక్యా వీరభద్రం రిక్షా తొక్కి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. బైకులు, ఆటోలు కూడా భారీగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తున్నారని, పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల లాభాల కోసం 8 గంటల పని దినాన్ని 12గంటలకు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదులు దాడులతో రాజకీయం చేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మతాల మధ్య గొడవలను సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తుందని విమర్శించారు. లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ దేశంలో అలజడిని సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కార్మికులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు దోడ్డపనేని కృష్ణార్జునరావు, తూము సుధాకర్, నాయకులు, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, కామినేని రవి, ఎస్.కె నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, షేక్ జమాల్ సాహేబ్, బాజోజు రమణ, బోడేపూడి వీరభద్రం, మల్లెంపాటి వీరభద్రరావు, మల్లేంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, కంసాని మల్లికాంబ, సంక్రాంతి పురుషోత్తమరావు, బెజవాడ వీరభద్రం, పాపగంటి రాంబాబు, యనమద్ది రామకృష్ణ, ఓర్పు సీతారాములు, చింతనిప్పు సులోచన, మాడపాటి మల్లికార్జున్ రావు, మాడపాటి వెంకటి, నూకల వెంకటేశ్వరరావు,అమరనేని కృష్ణ, మాడపాటి రామారావు, భూక్యా విజయ, బత్తుల ప్రమీల, చావా కళావతి, తాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

- **కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి**
- **600 రూపాయల వేతనాన్ని కూలీలకు అందించాలి**
- **డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**




**హనుమకొండ, మే 1 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లెబర్ కోడ్ బిల్లులను రద్దు చేయాలని, ఉపాధి కూలీల హక్కులకు భంగం కలిగిస్తున్న నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టంను తొలగించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా మే డే స్ఫూర్తితో ఉపాధి హామీ కార్మికుల హక్కులను కాపాడుకుందామని పిలుపునిస్తూ గురువారం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలోని పిష్ ఫండ్ పనిచేస్తున్న ఉపాది హామీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు పనివద్ద నీటి సరఫరా అందించాలని, వేసవి అలవెన్స్ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పని ప్రారంభమై ఇరవై యేండ్లు కావస్తున్న ప్రారంభ దశలో ఇచ్చిన పనిముట్లు తప్ప కొత్తగా నేడు ఇచ్చిన దాఖలాలు లేవని కూలీలకు పనిముట్లు అందించాలన్నారు. కొత్త కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, కుమార్, రాజు, వినోద్ ఉపాధి హామీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## కార్మిక వ్యతిరేక చట్టాలను ఆమోదించిన కేంద్రం

- **కార్మికుల హక్కులను గుండు గుత్తగా హననం చేస్తున్న కేంద్రం**
- **ఘనంగా మే డే వేడుకలు, ర్యాలీ**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్**



**కడప, మే 1 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవం "మే డే" సందర్భంగా సిపిఎం నూతన జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కడప కార్పొరేషన్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు కార్మిక సంఘాల ర్యాలీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం, ఎన్డీఏ కూటమి కార్మికుల పీకలపై వేలాడే కత్తులే న్యూ లేబర్ కోడ్లు పార్లమెంటులో ఆమోదించి, పారిశ్రామిక అధిపతిలకు రోజుకు 12 గంటలు పనులు చేపించుకోవడానికి అనుకూలంగా కార్మిక చట్టాల సంస్కరణలు తీసుకొని వచ్చి ఆధునిక బానిసత్వాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్మికుల హక్కులను గుండు గుత్తగా హననం చేశారని తీవ్రంగా ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో కీలకమైన బాధ్యతల్లో శాశ్వత ఉద్యోగులను మాత్రమే తప్పనిసరిగా నియమించాలని రాజ్యాంగ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ వర్కర్ల నియామకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. కార్మిక సంఘాల ఏర్పాటు చేసుకోవాలంటే పని ప్రదేశంలో ఉన్న కార్మికుల్లో 51 శాతం ఏ యూనియన్‌లో అయినా సభ్యులుగా ఉండాలని నిబంధన పెట్టి కార్మిక సంఘాలు లేకుండా, యాజమాన్యాల అన్యాయాన్ని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారు అన్నారు.

## అకాల వర్షానికి కూలిన ఇల్లు



**ఇల్లందు, మే 1 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం మామిడి గూడెం గ్రామపంచాయతీ ఎదళ్ళపల్లి గుంపు గ్రామానికి చెందిన ఎదళ్ళపల్లి వెంకటేశ్వర్లు రొంపేడ్ ప్రభుత్వ హాస్పటల్ లో అవుట్ సోర్సింగ్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం నిన్న రాత్రి రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్ష తాకిడికి రేకులు కొట్టుకపోయి రేకులు పగిలి ఇంట్లో వస్తువులు వంట సామాన్లు తడిసిపోయాయి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. ఉండటానికి నిలువ నీడ లేకపోవడంతో ప్రభుత్వం సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎస్సై సంపత్ గౌడ్




**నాగార్జునసాగర్, మే 1 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో నెట్ బాల్, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లలితతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ గౌడ్ మాట్లాడుతూ శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని తెలిపారు, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను మొబైల్ ఫోన్లకు అలవాటు పడకుండా క్రీడల వైపు ఆసక్తి కనపరిచే విధంగా చూడాలని అన్నారు. తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంపత్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత, పాఠశాల పి ఈ టి కిరణ్ కుమార్, సీనియర్ క్రీడాకారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**రామంతాపూర్, మే 1(నిఘా న్యూస్):** రామంతాపూర్ లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో గురువారం మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు ఐకమత్యంగా కలిసి హక్కుల సాధన కోసం పోరాటం చేయాలన్నారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లి ఎలక్ట్రికల్ టెక్నీషియన్లకు ప్రభుత్వం తరపున అందాల్సిన పథకాలు వచ్చేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరైనా ప్రమాదాల గురైన అనారోగ్యం పాలైన హాస్పిటల్‌లో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రేటర్ ఎలక్ట్రికల్, టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా బాలిరెడ్డి, రామంతాపూర్ అధ్యక్షులు గణేష్ లు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్, వెంకటేష్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి

- **ఇల్లందు కార్మిక వాడల్లో ఘనంగా మేడే వేడుకలు**
- **పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా**
- **ఎర్ర జెండా బలపడితేనే శ్రామికవర్గానికి మనుగడ**




**ఇల్లందు, మే 1 (నిఘా న్యూస్):** పేదల పక్షాన నిలబడి వారి హక్కు ల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య పునరుద్ఘాటించారు. 139వ మేడే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ కార్యాలయంలో, గనులపై జెకెఓసి, సివిల్ డిపార్ట్మెంట్, ఎస్ &పీసీ, సింగరేణి హస్పిటల్, 24ఏరియా, కొమరయ్య విగ్రహం, మార్కెట్ యార్డ్, జిసిసి గోడౌన్, వార్షికోత్సవాల స్థూపం, 21పిట్, విఠల్ రావు విగ్రహం, అఫ్జల్ స్థూపం వద్ద, పోలంప్లి రాజీవ్ నగర్ మరియు బస్తిలలో, తదితర ప్రాంతాల్లో ఎర్ర జెండాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏక మొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడి దారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్ళెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళకు మోడీ ప్రభుత్వం కొమ్ము కాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకుంటున్నాము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, గుగులోత్ కృష్ణ, టి.వెంకటేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు భుషణం, నూనె శ్రీనివాస్,చాంద్ పాష, ఎస్ రవి, హుస్సేన్, అనీత, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిక్కా శ్రీనివాస్, 23వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, హమాలి వర్కర్స్ యునియన్ నాయకులు చౌడపొయిన రామ్మూర్తి, బైరవెని సదానందం, మదు, బొల్లి కోమరయ్య, వడ్ల శ్రీనివాస్,జంగంపల్లి మోజెస్, మంచాల వెంకటేశ్వర్లు, బొప్పశెట్టి సత్యనారాయణ, బొడ రవి, షెక్ వలి, రవిశంకర్, మురహరి, సురేష్, దీన్ దయాల్, యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట్ డివిజన్ మున్సిపల్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆసుపత్రిలో డెలివరీ పేషెంట్స్‌కి అందుతున్నటువంటి వైద్య సేవలను, డయాలసిస్ సెంటర్లో డయాలసిస్ బాధితులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు సతీష్ గౌడ్, అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, తిరుపతి, యూసుఫ్ బాబా, సూరజ్ ముదిరాజ్, రాజ్ కుమార్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట్, మే 1(నిఘా న్యూస్):

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్లియర్ చేయండి

### అవినీతి ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకండి

### బ్రోకర్లను దగ్గరకు రానివ్వకండి : ఆర్డిఓ



**తూప్రాన్, మే 1 (నిఘా న్యూస్):** పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల విషయమై మునిసిపల్ కమిషనర్, తూప్రాన్, మండల గిరిదావర్, నీటి పారుదల శాఖా ఇంజనీర్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన ఆర్డిఓ జయచంద్ర రెడ్డి. ఇందులో భాగంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖ వద్ద ఉన్న మొత్తం 173 పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను గురువారం సాయంత్రం 7 గంటల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మధ్యవర్తులు, పైరవీకారులు డబ్బులు ఇస్తామనీ ప్రలోభాలకు గురి చేస్తే లొంగకండి, ఒకవేళ అధికారులు వారి నుండి ఎటువంటి డబ్బులు డిమాండ్ చేసినగాని, మధ్యవర్తులు జోక్యం చేసుకోకుండా, అవినీతి ఆరోపణలు వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో మే డే వేడుకలు



**తూప్రాన్, మే 1 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ టోల్గేట్ వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి. ముందుగా దండుపల్లిలోని ఐటిసి కంపెనీ, ఇండస్ మెడికేర్ కంపెనీల వద్ద జెండా ఆవిష్కరించారు. టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి రంగాలలో కార్మికులు, శ్రామికులు, లేకపోతే గనుక దేశ వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోతుందని కార్మికుల శ్రమ అంత ఇంత కాదని ఏమిచ్చిన వారి రుణాన్ని తీర్చుకోలేమని కితాబిచ్చారు. కార్మికుల విషయాలలో అధికార ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందులో జాగృతి పాషా, నరేన్ రెడ్డి, ధర్మేందర్, గణేష్ గౌడ్, యూనియన్ జనరల్ సెక్రటరీలు రఘుపతి, అజార్, అప్సర్, రమేష్, తూప్రాన్ గడ్డి వెంకటేశ యాదవ్ యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, నాగరాజుగౌడ్, సర్గల నరసింహులు, ఆబోతు వెంకటేష్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**అంబర్‌పేట, మే 1(నిఘా న్యూస్)** అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ 11 మంది లబ్ధిదారులకు గురువారం షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. హిమాయత్ నగర్ మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ తో కలిసి ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. పేదింటి ఆడపిల్లలకు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




శజల్పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలోని శ్రీ విద్యా భారతి స్కూల్ విద్యార్థి 600 లకు గాను 560 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ రాజు, ప్రిన్సిపాల్ భీమ్ సుశీల్ వర్మకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

– మహేశ్వరం, మే 1 (నిఘా న్యూస్):

# జ్వర పీడితులకు ఉన్నతమైన చికిత్స

### ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెట్ డా.రాజేంద్రప్రసాద్



**నల్లకుంట, మే 1 (నిఘా న్యూస్):** జ్వరం అనేది వ్యాధి కాదని. తదితర వ్యాధుల సంకేతం ప్రతిస్పందనే జ్వరం అని ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది జ్వర లక్షణాలను తరిమేయడమే శ్రేయస్కరమని హితబోధ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నల్లకుంట లోని ఫీవర్ ఆసుపత్రి లో 330 పడకలలో తన ఆధ్వర్యంలో సంబంధిత డాక్టర్లు జ్వర లక్షణాలు ఉన్న ప్రజలకు, జ్వర పీడితులకు, జ్వరంతో ఉన్న చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా కుక్క కాటుతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు కుక్కకాటు విషం విరగడానికి విషం విరుగుడు సూదులైన యాంటీ రాబిస్ టీకాలతో పాటు, అవసరమైన వారికి ఇమ్యునో గ్లబిలన్సి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వైరాలజీ ల్యాబ్ లో ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జ్వర లక్షణాలతో వచ్చిన ప్రజలకు రక్త పరీక్షలు, స్కాన్, ఈసీజీ, ఎక్స్ రే, తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జ్వరం రావడానికి కారణమైన వ్యాధిని గుర్తించి,వ్యాధి నిర్ధారణ అనంతరం వ్యాధిని బట్టి, వ్యాధి స్థాయిని బట్టి మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని వెల్లడించారు.ఓ.పి వైద్య విభాగంలో రోజుకు సుమారు 600 మంది నుండి 1500 మంది వరకు ప్రజలు చికిత్స పొందుతున్నారని అన్నారు. కాలానుగుణంగా సంక్రమించే వ్యాధులలో భాగంగా జూలై నెల మొదటి వారం నుండి డిసెంబర్ నెల 31 తేదీ వరకు ఓ.పి వైద్య విభాగంలో వైద్య సేవలు పొందే వారి సంఖ్య ఇంకా పెరుగుతుందని వివరించారు. అత్యవసర వైద్య సేవలు అందించు వైద్య విభాగంలో రోజుకు 100 మంది ప్రజల వరకు చికిత్స అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అతి తీవ్రమైన జ్వరం ఉన్నవారికి చికిత్స అందించిన గాని జ్వరం అదుపులో రాకుంటే ఉస్మానియా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ వైద్య విభాగానికి తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రిటికల్ కేర్ వైద్య విభాగానికి తరలించే సంఖ్య గతం కంటే గణనీయంగా తగ్గించడం జరిగిందని స్పష్టంగా వివరించారు. కుక్క కాటుకు గురైన ప్రజలు నెలలో 3వేల మంది వరకు చికిత్స పొందుతున్నారని అన్నారు. తనతోపాటు ఇద్దరు ఆర్ ఎం ఓ లు ఆసుపత్రి పర్యవేక్షణ చేస్తుంటారని తెలిపారు. 5 గురు జనరల్ ఫిజీషియన్లు జ్వర లక్షణాలు ఉన్నవారికి, జ్వర పీడితులకు, కుక్క కాటుకు గురైన వారికి, తదితర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని విశ్లేషించారు. చిన్నపిల్లల వైద్యనిపుణులు ఒకరు జ్వర లక్షణాలతో ఉన్న చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు సైతం అనారోగ్య లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రికి సరిపడినంత డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి, మెరుగైన చికిత్స పొంది ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వేసవి శిబిరాలతో యువతలో నైపుణ్యాల పెరుగుదల



**రాజేంద్రనగర్, మే 1(నిఘా న్యూస్):** నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంపు గురువారం ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం లో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు ఘన నివాళి అర్పించారు. క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఏర్వ సత్యనారాయణ, అడ్వకేట్ బూపాల్, జయప్రధా దేవి, కాశీగారి యాదగిరి, డాక్టర్ చేతన్ పాల్గొని కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతలో మెరుగైన నైపుణ్యాలు అభివృద్ధి చేయగలిగే అవకాశాలు కలుగుతాయన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసం పెంచడంలో తోడ్పడతాయని పేర్కొన్నారు. సాంకేతిక విద్య, వ్యక్తిత్వ వికాసం, కళలపై శిక్షణ వంటి అంశాలు వారికి భవిష్యత్తులో ఉపయోగ పడతాయని తెలిపారు.ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు మరిన్ని ప్రదేశాల్లో విస్తరించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.కష్టంతో కాకుండ ఇష్టంతో నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో ట్రస్ట్ ప్రతినిధులు కాశీగారి యాదగిరి, దొంతరాజు, ఐ.లక్ష్మి, చంద్రకళ సామల యాదయ్య క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ హెచ్ఆర్ మేనేజర్ గణేష్ గాయిత్రి, గుర్రం తిరుపతమ్మ క్యాంపు టీచర్లు హేమలత, శ్రావణి, రాజ్యలష్మి, స్వప్న, ఐశ్వర్య, భార్గవి దిక్షిత, గోంత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా మే డే వేడుకలు



### మే 20 జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**రాజేంద్రనగర్ మే 1 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో 139 వ మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవపల్లి చౌరస్తా,మున్సిపల్ కార్యాలయం వద్ద, బుద్వేల్ పార్టీ కార్యాలయం వద్ద, చింతల్ మెట్ లేబర్ అడ్డా వద్ద,రాష్ట్ర నాయకులు కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు,రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, పలువురు పార్టీ నేతలు జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ ఈ నెల మే 20వ తేది రోజున జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని,అన్ని రంగలో పనిచేసే కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.మే డే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు ఎండి కాజాబాయ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎంఏ రియాజ్,ఆఫీస్ సెక్రటరీ సత్యం, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రకాష్, జాషువ,శంకర్, సురేష్,రాజు, మహేందర్,సంగీత, జగన్,పెంటయ్య, సంతోష,లక్ష్మి, శ్యామలమ్మ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెయింట్ ఆగ్నేష్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

### స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఆంటోనీ హెలెన్ రాణి




**డోర్నకల్, మే 1 (నిఘా న్యూస్):** పదవ తరగతి ఫలితాలలో సెయింట్ ఆగ్నెస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు నియోజక వర్గంలోనే మొదటి 579రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో మొదటి స్థానంలో డోర్నకల్ పట్టణానికి చెందిన సెయింట్ ఆగ్నేష్, పాఠశాల మొదటి స్థానం కైవసం చేసుకోవడంతో సెయింట్ ఆగ్నేష్ పాఠశాల కరస్పాండెంట్ ఆంటోనీ, ప్రిన్సిపల్ హెలెన్ రాణి, ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలోని పాఠశాలలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. స్కూల్ ఆవరణలో మొదటి స్థానంలో నిలిచిన ప్రణవి, హేమచంద్ర, రెండో స్థానంలో నిలిచిన వర్షిణి తదితర విద్యార్థులకు తల్లిదండ్రులకు సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆంటోనీ హెలెన్ రాణి, మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, పాఠశాలతో పాటు వారి తల్లిదండ్రులకు గౌరవాన్ని నిలబెట్టిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సుమారు 28 మంది విద్యార్థులు 550, పైగా మార్కులు సాధించి డోర్నకల్ నియోజక వర్గంలో ఏడు మండలాలలో ని డోర్నకల్ సెయింట్ ఆగ్నేష్ పాఠశాలకు 579, మార్కులతో ఇద్దరు విద్యార్థులు, మొదటి స్థానం కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.

## మే డే రోజు విధుల్లో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు

### తమను కార్మికులుగా గుర్తించడం లేదని ఆవేదన



**అంబర్‌పేట, మే 1(నిఘా న్యూస్):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సెలవు ప్రకటించాయి. కానీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మే డే సందర్భంగా సెలవు ఇవ్వలేదు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు గురువారం యధావిధిగా ఉదయం ఐదు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విధుల్లో పాల్గొన్నారు. మే డే సందర్భంగా ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు జెండాలు ఎగరవేసి సంబురాలు జరుపుకోగా, పారిశుద్ధ్య కార్మికులు మాత్రం పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా పలువురు పారిశుద్ధ్య కార్మికులు నిఘా న్యూస్ తో మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే రోజు కూడా తమకు సెలవు ఇవ్వకపోవడం, తమతో పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వం, జిహెచ్ఎంసి తమను కార్మికులుగా గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మార్వోను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**సిరోల్, మే 1 (నిఘా న్యూస్):** సిరోల్ నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ వి నారాయణ మూర్తిని గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ ఉమ్మడి డోర్నకల్ మండల అధ్యక్షుడు బానోత్ రాము, తహసిల్దార్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా భావంతో ఉద్యోగ రీత్యా బడుగు బలహీన హరిజన గిరిజనులకు అండగా నిలుస్తూ సేవా భావంతో పనిచేయాలని కోరారు. వారి వెంట , అందనలపాడు గ్రామ అధ్యక్షుడు గోవిందా వెంకన్న, గ్రామ ఉపాధ్యక్షుడు అంగోతు నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రసిడెంట్ కొమరగిరి నగేష్ , జీడి సాయికుమార్ , ధర్మపురి వీర చారి కలిశారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ భూక్య రాజేష్



**డోర్నకల్, మే 1 (నిఘా న్యూస్):** రోజు రోజుకూ పెరుగుతున్న నేరాల అరికట్టటంలో సీసీ కెమెరాలు చాలా అవసరమని ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానమని డోర్నకల్ సీఐ భూక్య రాజేష్ అన్నారు. గురువారం మండలంలోని తాసిల్దార్ బంజర గ్రామంలో ప్రజలసే ఏర్పాటు చేసిన కెమెరాలను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు ఇదేవిధంగా సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని గ్రామాన్ని సురక్షితంగా కాపాడు కోవాలని నేరాలను నియంత్రించడంలో నేరాలు జరగకుండా నేరం జరిగినప్పుడు నేరస్తులను గుర్తించడానికి సిసిటివి కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహకరిస్తాయి డోర్నకల్ మండలంలోని ప్రతి గ్రామంలో పౌరులు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించి నేరాలను అరికట్టటంలో తోడ్పడాలని సీఐ రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గడ్డం ఉమ, మహిళా కానిస్టేబుల్ కవిత బంజారా గ్రామస్థులు పాల్గొన్నారు.

## భీమ్ రావు మాల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**రాజేంద్రనగర్, మే 1(నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం భీమ్ రావు మాల సంఘం కొత్వాల్ గూడ,నూతన కమిటీని పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా, చేవెళ్ల గిరి, ప్రధాన కార్యదర్శిగా,ఉపాధ్యక్షులుగా చేవెళ్ల రాకేష్,పత్యార రాములు,సిద్ధం విజయ్, కోశాధికారిగా పిల్లి రాహుల్ కుమార్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో చెరుకుల శ్రీనివాస్, నిరటి నర్సింహా, చేవెళ్ల రాజేష్, పత్తి నర్సింగ్ రావు, పత్యార శ్రీనివాస్, పంబాల చంద్రయ్య, పత్యార శేఖర్, ఆవుల బెంజమేన్, చేవెళ్ళ కృష్ణ, చేవెళ్ల రమేష్, పిల్లి ప్రేమ్ రాజు. పత్యార ఎలీషా, నవీన్ కుమార్, ఆవుల క్యాలెబ్, పంబాల రాజు, చేరుకుల నర్సింహా, చేరుకుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ మన హక్కుల సాధనకు మన సమస్యల పరిష్కారం కోసం కలసి కట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు.

# కార్మికులు సమాజ అభివృద్ధికి మూల స్తంభాలు




**మహేశ్వరం, మే 1(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ కే వి ఇన్చార్జి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. కార్మికులు ఈ సమాజానికి మూల స్తంభాలు వారి కృషితోనే ప్రగతి పథములో నడుస్తున్నాము అని తెలిపారు. దేశంలోని కార్మికులందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఫ్యాక్టరీలలో 12 గంటల విధానాన్ని రద్దు చేస్తూ, ఎనిమిది గంటల పని విధానాన్ని కల్పించాలని కార్మికులను నిరంకుశ ధోరణితో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, బ నాయకులు బాలరాజు, శ్రీనివాస్, నర్సిములు, రాజు, జగన్ రాజు. సోమ నాథ్,సురేందర్ తదతరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తితో హక్కులను సాధించుకున్న రోజు



**మహేశ్వరం, మే 1(నిఘా న్యూస్):** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా తుక్కు మున్సిపాలిటీ పారిశ్రామిక వాడల్లో సిఐటియు జెండా ఆష్కరణ చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అలువాల రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు హక్కులు సాధించిన రోజు అనేక త్యాగాలు చేసి ఎనిమిది గంటల పనితో పాటు అనేక హక్కులు సాధించి నాటి పాలకులకు సవాల్ విసిరిన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జోరల శ్రీశైలం, గ్రామ అధ్యక్షుడు స్వర్ణగంటి చంద్రయ్య, కటికల శంకర్, దప్పు పరమేష్, కొమ్మగళ్ళ కృష్ణ, నల్ల శేఖర్, పురుషోత్తం, మహేందర్, పేలే రవి, రాములు, సలేకుల పర్వతాలు, గ్రామ పెద్దలు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, అల్లే కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ అహ్మద్ కసాది మృతి



**మహేశ్వరం, మే 1(నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ ఎంఐఎం 3వ వార్డు మాజీ కౌన్సిలర్ అహ్మద్ కసాది అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కొత్తపేటలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం మృతి చెందాడు. స్నేహితులు, బంధువులు ఆప్తులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

# అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, మే 1 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని అన్ని గ్రామాలలోని అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన జిల్లాస్థాయిలో డాక్టర్లకు ఎం. ఎల్. హెచ్. పి లకు, ఎన్ సి డి పర్యవేక్షకులకు, స్టాఫ్ నర్స్ లకు, ఆరోగ్య కార్యకర్తలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆరోగ్య సర్వే కార్యక్రమం నిర్వహించి అసంక్రిమత వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి ఇంకా నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని సూచించారు. అసంక్రమిత వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల నివారణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. దీంతోపాటు అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ హెచ్.ఓ సంస్థ సభ్యులు డాక్టర్ అబ్దుల్ వాసే, ఏ.వో డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాసులు, మహేష్, రేణు కుమార్, జయరాం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడి రేసులో డేగల అంజయ్య



**వలిగొండ, మే 1(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి గా రేసులో ఉండడానికి వలిగొండ మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు వలిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడి రేసులో డేగల అంజయ్య యాదవ్ ఉన్నట్టు గురువారం తెలిపారు. గతములో విద్యాకమిటి చైర్మన్ గా వలిగొండ మండల కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ గా కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారాని మండల అధ్యక్షుడిగా అన్ని అర్హతలు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.

# మే డే స్ఫూర్తితో... కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు



**వలిగొండ, మే 1(నిఘా న్యూస్):** కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ఎండగడుదామని నాటి మేడేస్ఫూర్తితో హక్కుల రక్షణకై పోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు. గురువారం మండల వ్యాప్తంగా 'మేడే' సందర్భంగా వర్కట్ పల్లి, పొద్దుటూరు,తుర్కపల్లి, గొల్నేపల్లి, పహిల్వాన్ పురం,దాసి రెడ్డిగూడెం, మొగిలిపాక, గ్రామాల్లో జండావిష్కరణలు జరిగాయి. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద మేడేను పురస్కరించుకొని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య జెండావిష్కరణ చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులకు హక్కులు,అవకాశాలు లేకుండా చేస్తున్నారని ప్రాచీన యుగంలో శ్రామికులను శ్రమదోపిడి చేసుకున్న విధంగా నేటి సమాజంలో పని గంటల ను పెంచి పురాతన వ్యవస్థను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు పని గంటలు పెరగడంతో కార్మికులపై తీవ్రమైన భారం పడి వారు నిరుద్యోగులుగా మారుతున్నారని దీంతో నిరుద్యోగం మరింత తీవ్ర మవుతుందన్నారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి వారికి అనుకూలమైన వారి మూల సిద్ధాంతంగా ఉన్న మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావాలని తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. కార్మికులకు పని గంటలను 8 నుండి 12 పెంచి కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. దేశంలో సమ్మె చేసే హక్కు,పోరాడే హక్కు ప్రశ్నించే హక్కులు లేకుండా చేయడం కోసం అనేక కుట్రలను ముందుకు తెస్తుందని బిజెపి కార్మికు వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలన్నారు.

దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగి ప్రజల ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని రైతులు కూలీలుగా మారుతున్నారని విమర్శించారు. 2022-23 ప్రపంచ సర్వే ప్రకారం దేశంలో 1శాతం మంది సంపన్నులు 22.6 శాతం ఆదాయాలను మరియు 40.1శాతం దేశ సంపదను సొంతం చేసుకుంటున్నారని నాటి బ్రిటిష్ కాలంలో కూడా ఇలా జరగలేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేట్ల, పెట్టుబడుదారుల బొజ్జ నింపుతుందన్నారు. అదేవిధంగా దేశంలో 50 శాతం మంది ప్రజల వద్ద మూడు శాతం సంపద కూడా లేకుండా పోయిందన్నారు. మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నాలు చేసిందని రైతాంగ తిరుగుబాటుతో వెనక్కు తగ్గిందన్నారు. దేశంలో రోజు కూలి 300 రూపాయలకు పడిపోయిందని ప్రజలు మూడు పూటల పౌష్టికాహారంతో కూడిన తిండి తినలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిధుల లేమితో నీరుగార్చే ప్రయత్నం చేస్తూ పథకాన్ని తొలగించే కుట్రలు చేస్తుందన్నారు. ప్రజలు, కార్మికులు, కర్షకులు బిజెపి పాలనపై తిరగబడి వారి విధానాలను ఎండగట్టాలని మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం కందడి సత్తిరెడ్డి,వాకిటి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,పార్టీ మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రర్, చీర్క శ్రీశైలం రెడ్డి,దుబ్బ లింగం, కల్కూరి ముత్యాలు, మొగిలి పాక గోపాల్,ఏలే కృష్ణ, నాయకులు రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,కర్నాటి మత్స్యరాణి,ధ్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు,కొమ్ము స్వామి, పాలోజు శంకరాచారి,మైసోళ్ల నరేందర్, పోలేపాక విష్ణు, వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు గూడూరు చిన్న బుచ్చిరెడ్డి,పల్సం స్వామి, గంగాపురం కిష్టయ్య, పలుసం లింగం, గుండెపురి నరసింహ, బొడ్డుపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు తులం బంగారం ఏమైంది..!

### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి



**బాలాపూర్, మే 1 (నిఘా న్యూస్):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని లబ్ధిదారులకు తులం బంగారం ప్రభుత్వం బాకీ ఉంటుందని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చెందిన 83 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్ తో సంబంధం లేకుండా లబ్ధిదారులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఖచ్చితంగా ఇవ్వాల్సిందేనని, ప్రజలు అడుతున్నారని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల కంటే ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ముఖ్యంగా మహిళలకు రెండు వేల ఐదువందల ప్రతి నెల ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ లేదని చెప్తే సరిపోదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమంది ఐతే లబ్ధిదారులున్నారో అందరికీ తులం బంగారం ప్రభుత్వం బాకీ ఉంటుందని అన్నారు. ప్రతిపక్షంగా ప్రజల కోసం, హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరపున పోరాడుతూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఇందిరా దేవి, డీటీ మణిపాల్ రెడ్డి, కమీషనర్ జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అనీల్ కుమార్ యాదవ్, నవీన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, బిఆర్ ఎస్ నాయకులూ దీప్ లాల్ చౌహాన్, మదారి రమేష్, లక్ష్మణ్ ముదిరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ ఎంపీటీసీ విజయ లక్ష్మి, పంతంగి మాధవి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు

### బేడ బుడగ జంగం నాయకుడు రవి



**ముస్తాబాద్, మే 1(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా షెడ్యూల్ కులాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరైన బేడ బుడగ జంగం సామాజిక వర్గం వారిని కొంతమంది దళిత నాయకులమని చెప్పుకుంటూ వారిని అడ్డుకోవడం సరైన చర్య కాదని బేడ బుడగ జంగం యూత్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కడమంచి రవి పేర్కొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడూతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బేడ బుడగ జంగం సామాజిక వర్గం వారిని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి, ఇతర జిల్లాలలో, మండలాలలో ఉన్నవారు వీరి రక్త సంబంధీకులే నని గుర్తించిన తర్వాత. పూర్తి ఆధారాలతో జిల్లా ఉన్నతాధికారులకు రెవెన్యూ సిబ్బంది అందించిన నివేదిక పరిశీలన అనంతరం బేడ బుడగ జంగం కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టిన తర్వాత మాకు కుల దృవీకరణ పత్రాలు అందజేశారు. కానీ కొంతమంది రాజకీయ నిరుద్యోగులు తమ స్వార్థం కోసం, మమ్మల్ని బెదిరించి ఇబ్బందులకు గురిచేయడం తగదని సూచించారు. మీకేమైనా అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా ఎదుర్కోవాలని, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బేడ బుడగ జంగం నాయకులు మోతె పెద్ద వెంకటి, పర్వతం శ్రీనివాస్, యూత్ నాయకులు డొక్క రాజేష్, మోతె రాజు,పూర్ణ చందర్, చందు తదితరులు రవికి మద్దతు తెలిపారు.

# నాచారంలో ఘనంగా మేడే జెండా ఆవిష్కరణలు




**నాచారం, మే 1 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ పరిధిలో మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) సందర్భంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 12 చోట్ల జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సిఐటియు ప్రధాన కార్యదర్శి పి.గణేష్ నేతృత్వం వహించారు. మొత్తం 300 మందికి పైగా కార్మికులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.గణేష్ మాట్లాడుతూ మేడే చరిత్రను స్పష్టంగా వివరించారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు పనిగంటల పరిమితికి హక్కు కోరుతూ చేపట్టిన ఉద్యమంలో ఏడుగురు కార్మికులు ప్రాణత్యాగం చేసిన నేపథ్యంలో, వారి రక్తంతో తడిసిన ఎర్రగుడ్డే మేడే చిహ్నంగా మారిందని, అదే రోజు నుండి మే 1 న ప్రపంచ వ్యాప్తంగా కార్మిక దినంగా పాటిస్తున్నామని తెలిపారు. ఆ ఉద్యమ పుణ్యఫలంగా భారత్‌లో ఎన్నో కార్మిక చట్టాలు అమలయ్యాయని, పని గంటల పరిమితి, కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, గ్రాడ్యుటి, యూనియన్ గుర్తింపు వంటి హక్కులు కార్మిక వర్గం సంపాదించుకుందని గుర్తుచేశారు. ఇక కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ హక్కులను కాలరాసే ప్రయత్నంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా మార్చిందని, 2025 ఏప్రిల్ నుండి అవి అమలులోకి వచ్చేలా చేసినా, జాతీయ కార్మిక సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వబడిందని, ఇది భారత కార్మిక చరిత్రలో 23వ సమ్మెగా నిలుస్తుందన్నారు. కార్మికులు పోరాడితే ఉత్పత్తి నిలుస్తుందన్న వాస్తవాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, కార్మిక హక్కుల కోసం పోరాటం ఆగదని హెచ్చరించారు. జెండా ఆవిష్కరణల అనంతరం నాచారం నుండి 27 బైకులతో ఈసీఐఎల్ వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడి నుండి ఉప్పల్ రింగ్ రోడ్ దాకా బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ సిఐటియు నాయకత్వంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, బాబు, వై.శేఖర్ రెడ్డి, సత్యం గౌడ్, బాల్ రాజ్, లక్ష్మణ్, రమేష్, రామకృష్ణ, ఉపేందర్, సుధీర్ బాబు, నరసింహ, ఎల్లేష్, ఐలేష్, మల్లారెడ్డి, చంద్రారెడ్డి, అలీ, అంజయ్య, యాకయ్య, వెంకన్న, భాస్కర్, సైదులు, ఎండీ ఖదీ తదితరులు పాల్గొన్నారు.




మేడే సందర్భంగా బాలాపూర్ ఏఆర్సీఐ సమీపంలో ఏఆర్సీఐ కార్మికులు నిర్వహించిన కార్యక్రమంలో యెల్మేటి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూధన్ రెడ్డి, అచ్చన్న శ్రీనివాస్,కె సంజీవ, ఐ శంకరయ్య, జి అశోక్, టి సుధాకర్, కె యాదగిరి, ఎ మల్లేష్, ఇ అంజయ్య,జె సంజీవ్ కుమార్,ఏయ్ శంకర్,బి లక్ష్మయ్య, జె అరుణ, జె లలిత, జి యశోధ, జె ఉమ, ఎన్ శోభ, కె ఉమ తదితరులు పాల్గొన్నారు.

– బాలాపూర్, మే 1 (నిఘా న్యూస్)



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన నాళ్ళ చారి – ప్రశాంతి కూతురు అంకిత వివాహ మహోత్సవం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పోతుగల్ సింగల్ విండో చైర్మన్ తన్నీరు బాపూరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ మాజీ ఎంపీటీసీ కొండని బాలకిషన్, బిజెపి రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి,అంజయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

– ముస్తాబాద్, మే 1 (నిఘా న్యూస్):

# మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించాలి

### ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి




**ఇల్లందు, మే 1 (నిఘా న్యూస్):** ఇల్లందు కోర్టు ఆవరణంలో మే డే సందర్భంగా ఇల్లందు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మే డే అంటేనే ఒక చారిత్రాత్మక దినోత్సవం అని అన్నారు. పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు, సమాన పని వేళలు సమాన వేతనం ఉంటాయని, ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట వారిపై లైంగిక చర్యలకు పాలు పడితే చట్టరీత్యా చర్యలు కఠినంగా ఉంటాయని. మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలని అన్నారు. మహిళలకు పని ప్రదేశాలలో యాజమాన్యాలు భద్రతపరంగా బూట్లు, టోపీలు, హ్యాండ్ గ్లౌజులు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమా మహేశ్వర రావు, తపాలా సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ



**పెబ్బేరు, మే 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలో పది ఫలితాలలో అగ్రస్థానంలో మాస్టర్ మైండ్స్ హై స్కూల్ ఎస్ఎస్సి 2025 ఫలితాలలో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ హై స్కూల్ విద్యార్థులు భరత్ కుమార్ గౌడ్, సుప్రియ 563 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. సాయిరాం చంద్ర 556 మార్కులు, ధరణి కుమార్ 556 మార్కులు, లిఖిత 555 మార్కులు, అక్షయ శ్రీ 554 మార్కులు మరియు 500 మార్కులకు పైబడి 27 మంది విద్యార్థులు అగ్రస్థానంలో నిలబడ్డారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ లావణ్య, డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. మాస్టర్ మైండ్స్ హై స్కూల్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో కొనసాగడానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**వలిగొండ, మే 1(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల సమావేశం కరీంనగర్ లో ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చి ఉద్యమకారులకు అండగా నిలవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య, కదిరేని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**ఉప్పల్, మే 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా వాడవాడలా సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహించారు. చిల్కానగర్, ఉప్పల్, రామంతపూర్, హబ్సిగూడ, ఉప్పల్ పారిశ్రామిక వాడలలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈసీఐఎల్ సిఐటియు ఆఫీస్ నుండి ఉప్పల్ బీరప్ప గడ్డ సిఐటియు ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ సిఐటియు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు డి.జి. నర్సింగ్ రావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, డి.జి. నర్సింగ్ రావు లు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మే 20న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు, కర్షకులు పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సత్యం, కార్యదర్శివర్గ సభ్యురాలు కే. రవి, ఎం. వినోద, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.అశోక్, జె.చంద్రశేఖర్, సిఐటియు నాయకులు జి. శ్రీనివాసులు, జె. వెంకన్న, గణేష్, ఉప్పల్ సర్కిల్ నాయకులు ఎం.డి. గౌస్, జై. లలిత, ఊర్మి, నాగరాజు, వై.వెంకటేశ్వర్లు, ఏం. అశోక్ రెడ్డి, స్వామి, భీష్మ చారి, శేషు, వెంకటేష్, పట్టాభి రామయ్య, గంగారాం, మధు, శేఖర్, హీరా లాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



**బాలాపూర్, మే 1(నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ లో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో యెల్మేటి అమరేందర్ రెడ్డి తో కలిసి మాజీ మేయర్ పారిజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలు నాయక్, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు ఎర్ర జైహింద్, బి జంగయ్య, క్యారగారి శ్రీధర్, భాను ప్రసాద్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచ్చన్న శ్రీనివాస్, శ్రీశైలం, సుధాకర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల అండతోనే జక్కంపూడి ఎదిగారు

**అన్నివేళలా కార్మిక వర్గానికి అండగా ఉంటాం : జక్కంపూడి**



**రాజమహేంద్రవరం, మే 1 (నిఘా న్యూస్):** కార్మికుల అండదండలతోనే తన తండ్రి జక్కంపూడి రామమోహనరావు మంత్రిస్థాయికి ఎదిగారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్పష్టంచేసారు. అందుకే కార్మిక వర్గానికి ఎల్లవేళలా తమ కుటుంబం కృతజ్ఞతగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాడితోట సంహిత కన్వెన్షన్ హాలులో గురువారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గౌతమ్ రెడ్డి రముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విభిన్న రంగాలకు సంబంధించిన కార్మికులకు అతిథుల సమక్షంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ముందుగా కార్మిక కక్షపాతి పోరాట యోధుడు జక్కంపూడి రామ్మోహన్రావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా కార్మికులెవరికి కష్టం వచ్చినా, ఏ సమస్య వచ్చినా తప్పకుండ వారికి అండగా నిల్చి, పరిష్కారం కోసం కృషిచేస్తామని అన్నారు. కార్మిక సంఘాలను కూడా బలోపేతం చేసుకోవాల్సి ఉందని, దానిపై దృష్టి పెడతామని ఆయన చెప్పారు. వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటూ, కార్మికుడు అంటేనే జక్కంపూడి, జక్కంపూడి అంటేనే కార్మికుడు అనేంతగా కార్మిక వర్గంతో జక్కంపూడి కుటుంబానికి అనుబంధం పెనవేసుకుందన్నారు.

జక్కంపూడి రామమోహనరావుని కార్మిక వర్గం ఎలా చూసిందో, భవిష్యత్తులో జక్కంపూడి రాజాను కూడా అలాగే చూడాలని ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్మిక పక్షపాతి అన్నారు. రాష్ట్రమంతా పాదయాత్ర చేసి, ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక మొట్టమొదటి సరిగా పారిశుధ్య కార్మికుల జీతాలపై దృష్టి పెట్టారని, రూ 9వేలతో పనిచేస్తున్న వారి జీతాలను 21వేల రూపాయలకు పెంచిన మహానుభావుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆటో కార్మికులకు, దర్జీలు తదితర చేతివృత్తుల వారికి పదివేల రూపాయలు ఖాతాల్లో జమచేశారని, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగ పరిధిలోకి తెచ్చారని ఆయన అన్నారు. దేవుడి పేరుతొ నాటకాలు ఆడితే మట్టికొట్టుకు పోవడం ఖాయమని గౌతమ్ రెడ్డి హెచ్చరించారు. సింహాచలంలో కూలిపోయే గోడ కట్టి ఏడుగురిని బలి తీసుకున్నారని, తిరుపతిలో తొలిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోయారని, గోదావరి పుష్కరాల్లో 29మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొంటూ, ఇలాంటివాటికీ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు, జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం స్వర్ణ యుగంగా సాగిందని, దానికి కొనసాగింపుగా జగన్మోహన్ రెడ్డి పాలన నడిచిందని అన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆమె విమర్శించారు. కార్మికులకు ఏ కష్టం వచ్చిన జక్కంపూడి కుటుంబం అండగా ఉంటుందని, శత్రువు, మిత్రుడు అనే తేడా లేకుండా తన భర్త జక్కంపూడి రామమోహన రావు పనిచేశారని అన్నారు.

ఓడిపోయి మనం ఏమీ కోల్పోలేదని, నెగ్గిన వాళ్ళు ఏమీ చేయలేకపోతున్నారని ఆమె అన్నారు. సంపద సృష్టించ కుండా, సంపద కొల్ల గొడుతున్నారని ఆమె విమర్శించారు. అన్ని రోజులూ ఒకలా ఉండవని, రాబోయే ప్రభుత్వం మనదేనని స్వర్ణ యుగం మళ్ళీ చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, గెడ్డం రమణ, నందెపు శ్రీను ఇసుకపల్లి శ్రీను, వైకేయల్, కె.ఎల్.ఎన్ రెడ్డీ, వాడరేసు మూర్తి, డి.వి రెడ్డి సాయిబాబా, అడపాఅనిల్, మాసారామ జోగి, కోడి కోట, మానే దొర బాబు, అడపారాజు, కందకం శ్రీను, ఆరిఫ్, గౌస్ బాయ్ ఖాన్, సత్యనారాయణ వక్కచెర్ల కృష్ణ పెద్దిరెడ్డి శ్రీను బాలాజీ రెడ్డి కాసే రాజేష్ సునీల్ భవన కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు హొటల్ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎంఎల్ ) ఆధ్వర్యంలో మే డే వేడుకలు



**సీతానగరం, మే 1 (నిఘా న్యూస్):** సీతానగరం మండలం సీతానగరం పలివెల ఆధ్వర్యంలో సీతానగరం బస్టాండ్ సెంటర్, చీపురుపల్లి సెంటర్, సిపిఐ(ఎంఎల్) పార్టీ కార్యాలయం నందు మే డే సందర్భంగా జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా మహిళ అధ్యక్షురాలు కురుకూరి కృపమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఎర్రజెండా నీడని ఎన్నో దేశాలు అభివృద్ధి చెందాయని ఆమె అన్నారు. ఈరోజు చూస్తున్నాం ఎంతోమంది ఆడవాళ్లకు అన్యాయం జరుగుతుందని ఇప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకుండా చూసి చూడనట్టుగా వదిలేస్తుందని మన బతుకు మారాలంటే కార్మికులంతా ఏకమవ్వాలిని కార్మికుల దినోత్సవం రోజున మనం జెండా ఎగరవేసి మర్చిపోవడం జరుగుతుందని కార్మికులు అంతా కలిసికట్టుగా ఉంటే నే ఏదైనా సాధించగలమని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు మాట్లాడుతూ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులంతా కలిసికట్టుగా కదిలి రావాలని రాజకీయ నాయకుల అబద్ధాలు చెబుతూ అబద్ధపు హామీలు ఇచ్చి కుర్చీ ఎక్కిన తర్వాత మతాలు పేరుతో కుల సంఘాల పేరుతో జనాలను రెచ్చగొడుతున్నారని అన్నారు ప్రజలంతా కలిసికట్టుగా ఉంటే ఎవరిని నెగ్గించుకోవాలో మనకు తెలుస్తుందని అన్నారు. మనం తెలుసుకోలేని అంతకాలం రాజకీయ నాయకులు మనల్ని మోసం చేస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం సిపిఐ (ఎంఎల్) పార్టీ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, నందమూరి చిట్టి స్వామి, సిద్దే నాగరాజు, కొండేపూడి ఆదిలక్ష్మి, కొత్త పలి ఏసమ్మ, కామాడ నాగలక్ష్మి, డోల్ల పాపారావు పాల్గొన్నారు.

## కుల గణన బిజెపి చారిత్రాత్మక నిర్ణయం

**బిజెపి ఎమ్మెల్సీ అంజి రెడ్డి**



**సంగారెడ్డి, మే 1(నిఘా న్యూస్):** కులగణన చెపట్టడం లో దేశ ప్రధాని నరేద్రమోదీ బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమ%శీ% కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొందని బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు. గురువారం బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో సదాశివపేట మండలం నిజాం పూర్ గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటం పాల భిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏమ్మె ల్సి అంజి రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర%శీ% వచ్చిన తరువాత కులగణన తొలి సరి చెపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. 1931 తరువాత నేటి వరకు కులగణన జరుగ లేదన్నారు. దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ పాలించిన కులగుణన చేపట్టలేదన్నారు. కేవలం నరేంద్ర మోదీ వల్లే సాధ్యమైందన్నారు. నేడు కాంగ్రెస్ నేతలు సిగ్గు మాలిన మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. నెహ్రూ ఇంధిరా గాంధీ, సోనియా గాంధీ వల్ల కాలేదన్నారు. రాజకీయల కొస%శీ% కాంగ్రెస్ కులగణనను వాడుకోని కాంగ్రెస్ నమ్మక ద్రోహం చేసిందన్నారు. రాష్ట ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కులగణన తప్పుల తడకగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అణగారిన కులాలను అభివృద్ధి పథంలోకి తేవడానికి కులగణన ఉపయోగ కరమన్నారు. సబ్ కా సత్ సబ్ కా వికాస్ బిజెపి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజి రెడ్డి, ఉపాధ్యక్షు లు ఓదెల మాణిక్ రావ్, నాయకులు సారా కృష్ణ, నాయకులు నరేష్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**వలిగొండ, మే 1(నిఘా న్యూస్):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిఐటి అనుబంధ సంఘాలు భవన కార్మిక సంఘం, హమాలి కార్మిక సంఘం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, లారీ ఆటో ట్రాన్స్పోర్ట్ రంగాల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మే 1వ తేదీ అంతర్జాతీయ కార్మికుల పండుగని కార్మికులు జరుపుకుంటున్నారని అన్నారు. కార్మికులు రోజుకు 12 నుంచి 16 గంటల పని విధానం వద్దని రోజుకి ఎనిమిది గంటల పని విధానం కావాలని అమెరికాలోని చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు సమ్మె చేసి 8గంటల పని దినాన్ని పోరాడి సాధించుకున్న రోజు మే 1వ తేదీ అని అన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కాలరాస్తూ 12 గంటల పని విధానాలు ముందుకు తీసుకొస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్ట సవరణ రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని దీనివల్ల కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, సమాన పనికి సమాన వేతనం కార్మికులు అడిగే హక్కు లేకుండా చేస్తుందని దీనిపై ఆందోళనలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష- కార్యదర్శి కొండే నరసింహా, రాములు, ఎడవెల్లి. ఎల్లమ్మయ్య హమాలి సంఘం నాయకులు జ న్ని జంగయ్య, సింగరపు. వెంకటేష్, బీరప్ప, శంకర్, ఊ కుర్తి స్వామి వలయ్య, నర్సింహా, సత్తయ్య, నవీన్, మల్లేశం రాజు, లక్ష్మమ్మ, రాధిక, రేణుక, లలిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్, మే 1 (నిఘా న్యూస్):** వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన, క్రీడాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను గురువారం జిల్లా కేంద్రంలోని ఓ సిటీ స్టేడియంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమకు నచ్చిన క్రీడా అంశాన్ని ఎంపిక చేసుకొని అందులో రాణించాలన్నారు. మే 1 నుండి జూన్ 6 వరకు జరిగే వివిధ క్రీడా అంశాల్లో కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పర్యవేక్ష ణలో మెలకువలు నేర్చుకొని ఆటలో రాణించాలన్నారు. అనంతరం శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్, ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పరంజ్యోతి , జెఎన్టియు స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంజీవ్, క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొన్నారు.

## మే 3న జర్నలిస్టులకు సన్మానం



**హైదరాబాద్, మే 1 (నిఘా న్యూస్):** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరూ సీనియర్ జర్నలిస్టులైన గొరిగే రమేష్, జూలూరి రమేష్ లను సన్మానిస్తున్నట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిద్దరూ గత 30ఏళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. మే 3న బర్కత్పురలోని జస్టిస్ వామన్ రావు నివాసంలో ఈ సన్మాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.


## కోరుకొండలో మే డే కార్మిక దినోత్సవం



**కోరుకొండ, మే 1 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోరుకొండ గ్రామం రాఘవ నగర్ కాలనీలో ఏకలవ్య సెప్టిక్ ట్యాంకుల యజమానులు మరియు కార్మికుల ఆధ్వర్యంలో 139 వ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరపడం జరిగింది. ముందుగా సుత్తి కొడవలి జెండాను సంఘం నాయకులు దాసరి శీను ఎగరవేశారు. 139వ మేడే దినోత్సవం సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పి వెంకట నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ల ను తెచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని, వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, ఆపరేషన్ కగారు పేరుతో దక్షిణ భారతంలో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న హత్యాకాండను వెంటనే నిలిపి వేయాలని, ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకాలు నిలిపివేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకుకనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జగన్నాథం నాగన్న, దాసరి వెంకన్న, దాసరి శీను, అబ్రహం, పోతురాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

**రాష్ట్ర మైనారిటీ టిడిపి ప్రధాన కార్యదర్శి పి ఎస్కే మస్తాన్ షరీఫ్**



**బెల్లంకొండ, మే1 (నిఘా న్యూస్):** అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమనికి నేడు ఏపీకి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని రాష్ట్ర మైనారిటీ టిడిపి ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రధాని మోడి అధ్యక్షతన జరగనున్న అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి మండల మారుమూల గ్రామాల నుండి అత్యధికంగా కార్యకర్తలు ప్రజలు సభకు హాజరయ్యేటట్లు గ్రామ నాయకులు కృషి చేయాలని పేర్కొన్నారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీరు అల్పాహార వసతి ఉంటుందన్నారు.

## మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభించిన బత్తుల




**కోరుకొండ, మే 1 (నిఘా న్యూస్):** రాష్ట్రస్థాయిలో నా సేన నా వంతు కోఆర్డినేటర్‌గా ప్రథమ స్థానంలో ఉండి. రాజనగరం నియోజకవర్గ మహిళలకి ఆదర్శంగా నిలిచిన బత్తుల వెంకట లక్ష్మి జన్మదినం పురస్కరించుకుని బత్తుల బలరామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజానగరం మండలం రాజానగరం బస్సు స్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ నా జన్మదినం పురస్కరించుకుని మజ్జిగ చలివేంద్రాలు మూడు మండలాల్లో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన బాటసారులకు, చిరు వ్యాపారస్తులకు, ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్లను మంచి కోసం ఉపయోగించు కోవాలి



**లోకేశ్వరం, మే 1 (నిఘా న్యూస్):** స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించు కుంటే జీవితం సాఫీగా సాగుతుందని,సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలకు ఆకర్షితులై మోసాలకు గురికావద్దని లోకేశ్వరం ఎస్సై అశోక్ అన్నారు. మండలం లోని కిష్టాపూర్ గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా వృద్ధి చెందిన నేపథ్యంలో సైబర్ నేరాలు సైతం అదే స్థాయిలో జరుగుతున్నాయని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.లాటరీ గెలుచుకున్నారని, వర్క్ ఫ్రం హోం అని, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని, సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూ మోసం చేసేందుకు ప్రలోభాలకు గురి చేస్తారని డబ్బులు ఎవరూ ఊరికే ఇవ్వరని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తెలిసీ తెలియక మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. తెలియని వ్యక్తులు పంపే ఆన్లైన్ లింకులను క్లిక్ చేయకూడదని ఓటీపీలను చెప్పకూడదని అన్నారు.వేసవి సెలవులు ఉన్నందున పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వకూడదని సూచించారు. ఆయనతోపాటు ఏఎస్ఐ దిగంబర్ పోలీసు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలకు పునరంకితం అవుదాం

### సిపిఐ సీనియర్ నేత పువ్వాడ



**ఖమ్మం, మే 1(నిఘా న్యూస్):** 139వ మేడే స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు పునరంకితం కావాలని సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు.అనన్య త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో అనేక హక్కులు సాధించుకున్నామని ప్రతి హక్కు వెనక పోరాటం దాగి ఉందని ఆయన తెలిపారు. 139వ మేడేను పురస్కరించుకుని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ, స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్ర్యం తర్వాత కార్మికుల పక్షాన నిలబడి పోరాడింది సిపిఐ, ఏఐటియుసి మాత్రమేనన్నారు. ప్రస్తుత పాలకులు సంపన్న వర్గాల సేవలో తరిస్తున్నారని పేదలను పూర్తిగా –విస్మరించారని ఆయన ఆరోపించారు. పేదలు మరింత పేదలవుతున్నారని సంపద కొంత మంది చేతుల్లో పోగుబడుతుందని ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కార్మిక హక్కుల సాధన ఎర్ర జెండాతోనే సాధ్యమవుతుందని ఎర్ర జెండా నేతృత్వంలో జరిగే పోరాటాలకు దన్నుగా నిలవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, –పోటు కళావతి, సిహెచ్ సీతా మహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పిల్లి రమేష్, జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు,తాటి నిర్మల,యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, బోడా వీరన్న, ఎస్ కె సైదా తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో ఘనంగా మేడే వేడుకలు




**నారాయణపేట, మే 1 (నిఘా న్యూస్)** నారాయణపేట జిల్లా మక్తల్ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీస్ ముందు జెండా పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము ఎగురవేశారు. కొత్త బస్టాండ్ ఆటో స్టాండ్, దగ్గర బి నరసింహ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఎగురవేశారు. కూరగాయల మార్కెట్ యార్డులో దగ్గర కెంచ నారాయణ పార్టీ టౌన్ కార్యదర్శి ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ దేశంలో 47కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో 139వ మేడే స్ఫూర్తితో పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కాలేశ్వర్, సీనియర్ నాయకులు రామకృష్ణ పాల్గొని కార్మికుల కట్టు బానిసగా మార్చే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్ని విధాలుగా ప్రభుత్వాలు కార్మికులకు మేలు చేయాలని కార్మిక హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. నారాయణపేట మండలంలోని, కోటకొండ, అవంగాపూర్, బండగోండ, అప్పిరెడ్డిపల్లి, అప్పక్ పల్లి, చిన్న జెట్రం, కొల్లంపల్లి, జాజాపూర్, గ్రామలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పార్టీ సహాయ కార్యదర్శి అంజి, టౌన్ నాయకుడు సాదిక్, సలీం, నజీర్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు, సురేష్,ఆటో కార్మికులు, సాబీర్, మల్లేష్, రాజు, ఆనంద్, జిలాని, నయుం, జగదీష్, తాజ్, హనుమంతు రవి, నరసింహ తది తరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో హక్కుల సాధిద్దాం : ఆవుల మునిరెడ్డి



**తిరుపతి, మే 1(నిఘా న్యూస్):** శ్రమజీవుల హక్కుల సాధనకై గలమెత్తి ఉద్యమించిన మేడే స్ఫూర్తితో మెకానిక్ కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా హక్కుల సాధనకై ఐక్యతతో ఉద్యమిద్దామని తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి పిలుపు నిచ్చారు. తిరుపతి టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రవేటు ఫంక్షన్ హాల్లో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్ వృత్తిలో రాణిస్తున్న కార్మికుల వృత్తికి చేయూతనందిస్తున్న వివిధ కంపెనీల స్పేర్ పార్ట్స్ ప్రతినిధులను జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానిక్ వృత్తినే జీవనంగా నిరంతరం శ్రమిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికుల సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్మికులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతి ఆరోగ్య పరిరక్షణ కోసం అసోసియేషన్ తగు చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. మెకానిక్ కార్మికులందరూ ఐక్యతతో ముందడుగు వేస్తూ అసోసియేషన్ అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులందరికీ ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు లక్ష్మణరావు, ప్రభు,గురు ఆచారి,బాబు, సోమశేఖర్,కేశవ, రాము, మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా ఒక్కటే

### చింతూరులో సిపిఐ మేడే ఉత్సవాలు




**చింతూరు, మే 1(నిఘా న్యూస్):** ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ అన్నారు. 139వ మే డే సందర్భంగా చింతూరు మండల వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతూరు సెంటర్లో ఏఐ టీయూ సీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరించారు. అనేక గ్రామాల్లో సిపిఐ జండా ఆవిష్కరణలు నిర్వహించి సభలు సమావేశాలు జరిపారు. పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న హక్కులపై నేటి పాలకులు తీవ్రంగా దాడి చేస్తున్నారని విమర్శించారు.కార్మిక ప్రజా హక్కులపై కేంద్ర ప్రభుత్వం ఉన్మాద పూర్వకమైన దాడులను ప్రతిగ టించి ప్రజాస్వామ్య హక్కుల రక్షణ కోసం కృషి చేయటమే మేడే అమరవీరులకు ఇచ్చే నివాళులని డివిజన్ నాయకులు యస్. కే రంజాన్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రైతులు పంటల గిట్టుబాటు ధరలు చట్టం కావాలని కార్మికులు కనీస వేతనం 26 వేలు కావాలని డిమాండ్ చేశారు . చదువుకునేందుకు బడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిపి పరిశ్రమలు కావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు రైతులపై ఆర్థిక భారాలు వేస్తుందని కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కనిపిస్తుందని విమర్శించారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయిలో ఉందని తెలిపారు. సంక్షేమ పథకాలకు నిధులు కోత పెట్టడం ద్వారా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వాలు తూట్లు పడుతున్నాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు మేడే పోరాట స్ఫూర్తితో సిపి ఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయటం ద్వారా సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందని జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యస్ కె రంజాన్, ఏ ఐ టి యూ సి నాయకులు. చల్ల రామయ్య,కృష్ణ సత్య నారాయణ, హరి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఆత్మీయ భరోసా వర్తింప జేయాలి

- మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి రమేష్



**మధిర, మే 1(నిఘా న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని సిపిఐ అనుబంధం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సందర్భంగా సీనియర్ కామ్రేడ్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తలారి ఏడుకొండలు అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు స్మారక స్తూపం వద్ద అరుణ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,జాతీయ ఉపాధి హామీ పథకంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ముడిపెట్టడం సరికాదన్నారు.రైతు భరోసా మాదిరి కూలీ భరోసా పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ప్రతి కూలీ కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు.ఉపాధి హామీ పథకం పని కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు ఖాతాల్లో జమ చేయాలని పైలెట్ ప్రాజెక్టుల పేరుతో మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేయటం సరికాదని అన్ని గ్రామాల్లో ఆత్మీయ భరోసా అమలు చేయాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.700 కూలీ గిట్టేలా పథక నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వం పెరిగిన జీవన వ్యయం, నిత్యావసర వస్తువుల పెరుగుదలను ప్రాతిపదిక కూలీ నిర్ణయించాలని రమేష్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని,జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దెందుకూరు గ్రామ శాఖ కార్యదర్శి కొండూరు నాగేశ్వరరావు,తలారి నాగేంద్రమ్మ, దయామని, కనపర్తి స్వామి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో మే డే వేడుకలు



**ఆలేరు, మే 1 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని టంగుటూరు ప్రీమియర్ ఎక్స్ప్లోసింగ్ కంపెనీ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్మిక దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జి ఈ పి ఎల్ కంపెనీ జనరల్ సెక్రెటరీ,శ్రీధర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ఐక్యత ఉండాలని కార్మికుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని పని వత్తుల విధానం కార్మికులకు వేతన చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రీమియర్ ఎక్స్ప్లోసింగ్ కంపెనీ కార్మిక విభాగం నాయకులు కార్మికులు, ఆఫీస్ బేరర్స్ ఐలయ్య రాజు కొత్తపేట వీరమల్లు నంద ఎల్లయ్య,మహమ్మద్ రహీం కృష్ణ శ్రీను బీరయ్య కంటి బాలరాజు నీరటి అయోధ్య బండ మహేందర్ మారజోడు, తునికి గణేష్ యాదగిరి,కోటగిరి నరసయ్య సతీష్ రెడ్డి తిరుపతిరెడ్డి,గణేష్ బండి ఉపేష్ ఆరే, రాజుఎగిడి,లక్ష్మణ్, వీరేశం, స్వామి,

## మృతుల కుటుంబాలను ఓదార్చిన గొంగిడి మహేందర్ రెడ్డి



**మోటకొండూరు, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ బాబు పేలుళ్లు మృతి చెందిన మోటకొండూరు చందోజు దేవీ చరణ్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటాం కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి న్యాయం చేస్తాం,వారి కుటుంబానికి హామీ ఇచ్చారు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముటకొండూరు మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య మండల ప్రధాన కార్యదర్శి ఎగిడీకృష్ణ మండల రైతు సమన్వయ, అధ్యక్షులు భూమండ్ల,ఐలయ్య మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ బురాన్ ఖాన్,ఆలేరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ బీరకాయల రాములు , జూలికపల్లి వెంకటేష్ కాదూరి ఎలంధర్, జంపాల భాస్కర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వలిగొండ, మే 1(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన జినుకల ప్రశాంతి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన 56 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఆరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, దామెర అంజయ్య, జినుకల మల్లేష్, కసిర బోయిన వెంకటేష్, నరాముల మహేష్, రేఖ మత్స్యగిరి, కందుకూరి సంజీవ, ముక్కాంలగణేష్, జినుకల రాజు, జక్కుల మత్స్యగిరి, ఓరుగంటి లక్ష్మయ్య, పాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ రక్తదానం



**పెబ్బేరు, మే1 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలానికి చెందిన వెంకటమ్మ అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పటల్‌లో ఆపరేషన్ కోసం అడ్మిట్ అవ్వడం జరిగింది.ఆమెకు వెంటనే అరుదుగా దొరికే ఎబి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలని లేకపోతే ఆపరేషన్ చేయడం కష్టం అని డాక్టర్స్ నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో ఎంత వెతికినా దొరకకపోవడంతో చివరికి యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధును ఆశ్రయించిన వెంటనే సమాచారం తెలుసుకున్న ఫౌండేషన్ మానవత్వంతో స్పందించి ఎబి పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. ఫౌండేషన్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ఒక నిండు ప్రాణం కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నవీన్ గొబ్బూరు, రక్తదాత నవీన్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో ఘనంగా మే డే వేడుకలు

**మేడ్చల్, మే 1(నిఘా న్యూస్):** మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ వద్ద మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ,ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ జెండా కార్మిక విభాగం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మే డే అంటే కార్మికుల అనేక త్యాగాలు సమ్మేళనం,కార్మికుల హక్కులను సాధించుకున్న దినం గా మేడే విరాజిల్లు తున్నదని, ఈ దేశంలో కార్మికుల పక్షాన అనేక చట్టాలు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యాక్షులు కంచలపల్లి చంద్రయ్య గౌడ్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు)ముదిరాజ్,కౌడే మహేష్ కురుమ,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్‌సిసెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదండపురం సత్యనారామణ,రామన్నగారి సంతోష్ గౌడ్, కనకాల నాగభూషణం (బుషి), ఆటో విజయ్,ఆటో నర్సింగ్ రావు, కనకాల శివ కుమార్ (బిపిటి రాజు), దుర్గం వెంకటేష్ ముదిరాజ్, కాలేరు శ్రీకాంత్ వంజరి, నడికొప్పు రంజిత్ ముదిరాజ్,రాజబొల్లారం పాషా, వేముల రంజిత్ రెడ్డి,ఆటో యూనియన్ నాయకులు, ఐఎన్‌టియుసి సభ్యులు మేడ్చల్ మున్సిపాలిటీ, ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### టో యూనియన్ ఆధ్వర్యంలో..
## మేడే వేడుకలు

**మేడ్చల్, మే 1(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో శక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని డబిల్ పూర్ శక్తి ఆటో యూనియన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ ఉప అధ్యక్షుడు సుక్క అశోక్ ఆటో యూనియన్ సభ్యులుతో కలిసి కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఆటో స్టాండ్ వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులకు కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం శ్రమించే కార్మికుల కోసం మే డే కార్మిక దినోత్సవం నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. యూనియన్ సభ్యులు ఆటో యూనియన్ ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులు శ్రమించని రోజు ఏ రంగం ఆర్థికంగా ఎదగలేదని అలాగే కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలు యాజమాన్యాలు కల్పించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కల్పోయం అని ప్రభుత్వం డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని కోరారు. కార్మికులకు సమగ్రమైన చట్టం లేక కనీస సౌకర్యాలు లేక కార్మికులు నిరంతరం శ్రమ దోపిడీకి గురవుతున్నారు. పాలక వర్గాలు సైతం కార్మికుల కష్టాలను గురించి ఆలోచించకుండా పెట్టుబడిదారీ వర్గాలకు బహుళ జాతి కంపెనీలకు దాసోహం అంటూ కార్మిక వర్గ శ్రమను కారుచౌకగా పెత్తం దారులకు దోచి పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు లక్ష్మణ్, నాగరాజు గౌడ్, నర్సింగ్, ఎల్లయ్య, ప్రభాకర్, యాదగిరి, మల్లేష్, సుధాకర్, దాసు, బాలకృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



### కమ్యూనిస్టులు బలపడితేనే...
# పేదలకు న్యాయం అందుతుంది

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని ● కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'

**కొత్తగూడెం, మే 1(నిఘా న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్ర జెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు,గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబ శివరావు మేడే జెండాను ఆవిష్కరించారు. చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్పూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో,ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి,త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం,ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు,మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్పూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి,కంచర్ల జమలయ్య, జి.వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్న కుమారి,పొలమూరి శ్రీనివాస్,దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు,జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు,షమీమ్ పాల్గొన్నారు.

## అసకర్ ఐటీ సంస్థ నూతన కార్యాలయం ప్రారంభం

### హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్



**శేరిలింగంపల్లి, మే 1 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మహానగరానికి తలమానికమైన హైటెక్ సిటీలో వివిధ రకాల పరిశ్రమలలో నైపుణ్యం, సాంకేతిక సేవలు అందించడానికి అందుబాటులోకి అసకర్ ఐటి సంస్థ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లు కొనియాడారు. గురువారం హైదరాబాద్ హైటెక్ సిటీ సైబర్ టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అసకర్ ఐటీ ఇంజనీరింగ్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సంస్థ ఫౌండర్ ప్రభంజన్ రెడ్డి, జనరల్ మేనేజర్, హెచ్ఆర్ సాయికుమార్ లతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మెకానికల్, సివిల్ ,ఎలక్ట్రికల్, కెమికల్ వంటి కోర్ ఇంజనీరింగ్ శాఖలకు సేవలు అందిస్తున్న అసకర్ ఐటీ సంస్థ వారు ఏర్పాటు చేసిన ప్రధాన కార్యాలయం ద్వారా మరింత పురోభివృద్ధి సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అకాంక్షించారు. ఇంజనీరింగ్ రంగంలో వివిధ రకాల సేవలను అందించడంతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను ,పరిష్కారాలను అందిస్తామని అసకర్ ఐటీ ఫౌండర్ ప్రభంజన్ రెడ్డి తెలిపారు. ప్రీ బిడ్ ఇంజనీరింగ్, బిల్డ్ ఇంజనీరింగ్, స్మార్ట్ కన్వర్షన్స్ , ప్రొక్యూర్ మెంట్ సపోర్ట్ , ఫ్యాబ్రికేషన్ , ప్రాజెక్ట్, నిర్వహణ, నాణ్యత నిర్వహణ, మ్యాన్ పవర్ తదితర సేవలను ఇంజనీరింగ్ , సాఫ్ట్ వేర్ సంస్థలకు అందిస్తుందిస్తున్నామని వివరించారు. దీంతో పాటు చమురు, గ్యాస్, పెట్రోకెమికల్, రిఫైనరీ, లోహాలు , ఖనిజాలు, పవర్, క్రయోజెనిక్స్ ,రసాయనాలు, ఎరువులు, నీటి శుద్ధి ,మౌళిక సదుపాయాలు, భవన రంగాల్లో ఇంజనీరింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు.

## కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను వ్యతిరేకిద్దాం

### సిఐటియు జెండా ఆవిష్కరించిన జిల్లా నాయకురాలు శశికళ



**మద్దూర్, మే 1 (నిఘా న్యూస్):** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని పేదిరిపాడ్ చౌరస్తా దగ్గర సిఐటియు జండా ఆవిష్కరణను ఆ సంఘం జిల్లా నాయకురాలు శశికళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మొహ్మద్ అలీ, జిల్లా కమిటీ సభ్యులు అశోక్ హాజరై మాట్లాడుతూ మే డే స్పూర్తితో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకుందాం అని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిద్దామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శ్రామికుని గౌరవించాలని, శ్రమను గుర్తించాలని శ్రమను ప్రోత్సహించాలని అప్పుడే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. శ్రమకు తగ్గ ఫలితాన్ని అందించడంలో ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, డైలీ వైజర్ తదితర అనేక పేర్లతో కనీస వేతనం అందించడం లేదని పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పర్మినెంట్ కార్మికుడు కాంటాక్ట్ కార్మికుడు చేసే పనిలో తేడా లేదు కానీ ఇచ్చే ఫలితములో ప్రభుత్వాలు యజమాన్యాలు వ్యత్యాసాలు చూపిస్తున్నారని తెలిపారు. 1886 సంవత్సరంలో చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటం చేసి తమ ప్రాణ త్యాగాలతో కార్మిక హక్కులు సాధించారని గుర్తు చేశారు. దేశ సంపద శ్రమ ద్వారానే సృష్టించబడుతుందని శ్రమ చేస్తున్న శ్రామికుని గుర్తించడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలని కార్మిక హక్కులను కాపాడాలని అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు సంగటితంగా పోరాడే హక్కు రాజ్యాంగం కల్పించిందని రాజ్యాంగం కల్పించిన హక్కునే నేడు పాలకవర్గాలు కాలరాస్తున్నారని రాజ్యంగం మౌళిక సూత్రాలు ప్రజాస్వామ్యం, లౌకికత్వం, మాట్లాడే హక్కు జీవించే హక్కులకు ప్రమాదం పాలక వర్గలే తేస్తున్నారని మర్శించారు. మే డే వర్ధిల్లాలి, సోషలిజం వర్ధిల్లాలి. కార్మిక కర్షక, ఐక్య పోరాటాలు వర్ధిల్లాలి, సామ్రాజవాదం నశించాలని అంటూ కార్మిక వర్గ ఐక్యత కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ మండల అధ్యక్ష కార్యదర్శులు పుష్ప, లక్ష్మీ, హమాలి సంఘం నాయకులు మల్లేష్, గోపాల్, పెంటర్ సంఘం నాయకులు కృష్ణ, కిటు, మండల రైతు సంఘం నాయకులు హనుమంతు, విఓఏ ల సంఘం డి. శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మే డే స్పూర్తితో లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం : సిఐటియు

**చింతూరు, మే 1(నిఘా న్యూస్):** మే డే స్పూర్తితో లేబర్ కోడ్ రద్దుకై పోరాడుదాం అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్లు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఎర్రంపేటలోని హమాలీ సెంటర్లో ను, విద్యుత్ కార్యాలయం వద్ద, చింతూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా సినిమా హాల్ సెంటర్లో గిరిజనుల అమరవీరుల స్థూపాల వద్ద, సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద మే డే అరుణ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సభలో పోడియం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పల్లపు వెంకట్, సీసం సురేష్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని లేబర్ కోడ్ అమలు చేసే దాంట్లో అత్యుత్సాహం చూపిస్తున్నాయన్నారు. లేబర్ కోడ్ కనక అమలు జరిగితే కార్మికులు హక్కులను కోల్పోతారని పని దినాలు పెంచి శ్రమ దోపిడీ జరుగుతుందన్నారు. 1886 సంవత్సరంలో ఆనాడు చికాగో నగరంలో కార్మికుల హక్కులకై పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు రక్తంతో తడిసిన గుడ్డ ఎర్రజెండాగా మార్చి ఎగురవేయడం జరిగిందన్నారు. బహుళ జాతి కంపెనీలకు దేశ సంపదను పరిశ్రమలను కట్టబెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూను తున్నాయన్నారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా జీవోలను రద్దుచేసి గిరిజనుల మనుగడను దెబ్బతీస్తున్నారని తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని పోరాటాలు చేసి అడ్డుకోవడం జరిగిందని దీనికి కార్మికుల ఐక్యతే కారణమన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులందరూ ఏకమై పోరాటాలు చేస్తేనే ప్రభుత్వాలు లొంగుతాయని లేకుంటే కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందన్నారు. అనంతరం లేబర్ కోడ్లను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పుస్తకాలను ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పల్లపు పెద్దరాములు, పుల్లారావు, సుబ్బారావు, పొడిఎంలక్ష్మణ్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం పట్టివేత




**శంషాబాద్, మే 1 (నిఘా న్యూస్):** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుకున్న, డైరెక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్స్ రెవెన్యూ అధికారులు. అధికారుల వివరాల ప్రకారం. దుబాయ్ టు హైదరాబాద్ వయా మస్కట్ మీదుగా 3.5 కేజీల బంగారు బిస్కెట్ లను తీసుకువస్తున్నారు. విశ్వనియత సమాచారం మేరకు మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బందిని తనిఖీ చేయగా వారి వద్ద బంగారు బిస్కెట్లు బయటపడ్డాయి. మొత్తం బంగారం సీజ్ చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. సిజ్ చేసిన బంగారం విలువ 3 కోట్ల 45 లక్షల 79 వేల 300 రూపాయలు ఉంటుందన్నారు.

# కార్మిక హక్కులను, పని గంటలను కాపాడుకుందాం

### మే దినోత్సవ సభలలో కందారపు మురళి



**తిరుపతి, మే 1(నిఘా న్యూస్):** కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని, 8 గంటల పని విధానాన్ని కాపాడుకోవడమే నేటి మే 'డే' కర్తవ్యమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అన్నారు. కార్మిక హక్కుల దినోత్సవం మే 'డే' ని తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు మునిరాజ ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నేత ఎస్. జయచంద్ర అధ్యక్షత వహించారు. దేశంలోని కార్మిక వర్గానికి వైసీపీ టిడిపిలు బిజెపితో కలిసి ద్రోహం చేశాయని అన్నారు. 139 ఏళ్ల కిందట పని గంటల కోసం కార్మిక వర్గం సాగించిన పోరాటం, వారు చేసిన బలిదానాలు, త్యాగాలను అపహాస్యం చేసే రీతిలో మోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని మురళి అన్నారు. తిరుపతి జిల్లాలోని పలు పరిశ్రమలలో, తిరుపతి నగరంతో పాటు సమీప మండలాలలో పెద్ద ఎత్తున బిల్డింగ్ నిర్మాణాలు సాగుతున్నాయనిలక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని, ఇటీవల కాలంలో ప్రమాదాలు పెద్ద ఎత్తున పెరిగాయని అటు పరిశ్రమలలోనూ, ఇటు బిల్డింగ్ రంగంలోనూ ప్రమాదాల కారణంగా కార్మికులు చనిపోతున్నారని వారి కుటుంబాలు వీధుల పాలవుతున్నాయని కందారపు మురళి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, స్విమ్స్, ఆయుర్వేదం, మెటర్నరీ, యూనివర్సిటీలు వంటి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో అతి తక్కువ వేతనాలతో కాంట్రాక్టు విధానం పేరిట కార్మికులతో పనిచేయించుకోవడం దారుణమని వివరించారు. కార్మిక హక్కుల పరిరక్షణకై దేశంలో మరో స్వాతంత్ర పోరాటం సాగాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని కందారపు మురళి తన ప్రసంగంలో పేర్కొన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయం తో పాటు, రుయా ఆసుపత్రి, స్విమ్స్, బర్డు, యూనివర్సిటీలు, ఆటో స్టాండ్ లు, బిల్డింగ్ కార్మికుల కేంద్రాలు హాకర్స్ సెంటర్ లలో సిఐటియు పతాకాలను నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మే 20 తేదీన జరిగే సమ్మె పుస్తకాలను ఆవిష్కరిస్తూ మేడే ప్రతిజ్ఞను కార్మికులు చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా, నగర నేతలు టి సుబ్రమణ్యం, వేణుగోపాల్, మాధవ్, సాయి లక్ష్మి,అవనిగడ్డ పద్మజ, లక్ష్మీనారాయణ, రెడ్డప్ప,వి ఎస్ మణ్యం, ఎన్ డి శ్రీనివాసులు, చిన్నా, బుజ్జి, బాలాజీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com